TIMES OF VARTHA (02-01-2025)MAAD_times of varha main (13-2).qxd 1/2/2025 5:36 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ గురువారం, 02 - జనవరి - 2025 సంపుటి : 16 సంచిక : 149 పేజీలు 08 వెల : 6/-


## నగరవాసులకు సీఎం న్యూ ఇయర్ గిఫ్ట్



### మేడ్చల్, శామీర్‌పేట్‌కు మెట్రో పొడిగింపు

### డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశం : హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైదరాబాద్ నగర నార్త్ సిటీ ప్రజల మెట్రో రైల్ కల త్వరలోనే నెరవేరనుంది. అందుకు నూతన సంవత్సర కానుకగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రీన్ సిగల్ ఇచ్చారు. ప్యారడైజ్–మేడ్చల్ (23 కిలోమీటర్లు), జేబీఎస్– శామీర్‌పేట్ (22 కి.మీ.) మెట్రో కారిడార్లకు డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్స్(డీపీఆర్‌లు) సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వాటిని మెట్రో రైల్ ఫేజ్–2 'బి'లో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించాలని హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని ఆదేశించారు. బుధవారం పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డితో ఈ రెండు కారిడార్లకు డీపీఆర్ తయారీ విషయంలో చర్చించిన ముఖ్యమంత్రి ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్యారడైజ్ మెట్రోస్టేషన్ నుంచి తాడ్‌బండ్, బోయినపల్లి, సుచిత్ర సర్కిల్, కొంపల్లి, గుండ్ల పోచంపల్లి, కండ్లకోయ, ఓఆర్‌ఆర్ ఎగ్జిట్ మీదుగా మేడ్చల్‌కు దాదాపు 23 కిలోమీటర్ల కారిడార్ ఉంటుంది. అదే విధంగా జేబీఎస్ మెట్రో స్టేషన్ నుంచి విక్రమ్‌పురి, కారానా, తిరుమలగిరి, లోతుకుంట, అల్వాల్, బొల్లారం, హకింపేట్, తూముకుంట, ఓఆర్‌ఆర్ ఎగ్జిట్ మీదుగా శామీర్‌పేట్‌కు 22 కిలోమీటర్ల పొడవునా ఈ కారిడార్ విస్తరించి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మెట్రో ఎండీ వివరించారు. గతంలో మల్కాజ్‌గిరి

మిగతా 5లో..

### కేంద్రమంత్రి హామీతో ఉత్తరభాగం త్రిపుల్ ఆర్

# రైతుల్లో చిగురించిన ఆశలు

- ఇద్దరు కేంద్ర మంత్రులు, బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు నితిన్ గడ్కారీతో సమావేశం
- ఓఆర్‌ఆర్ (హైవే) నుండి త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణం
- 40 కిలోమీటర్ల మేరకు పెంచితే తెలంగాణలో బిజెపికి తిరుగుండదు
- ఉత్తర భాగం ఆర్‌ఆర్‌ఆర్ మొదటి అలైన్మెంట్ 3డి డిపిఆర్
- రెండవ అలైన్మెంట్ డీపీఆర్ మార్పు ఎలా జరిగింది?
- మూడు పంటలు పండే భూములను, హెచ్‌ఎండిప పరిధిలోని ప్లాట్లు భూములను తీసుకో కూడదటున్న భూసేకరణ 2023 చట్టం
- 3డి జారీ చేయడంలో అంతర్యంపై వివరించని నేషనల్ హైవే అథారిటీ అధికారులు
- త్రిబుల్ ఆర్‌తో లబ్ధి పొందేది కాంగ్రెసా? బిజెపియా?




> "ఉత్తర భాగాన కలిగి ఉన్న మూడు పంటలు పండే భూములను, హెచ్‌ఎండిఏ పరిధిలోని ఉన్న ప్లాట్లు భూములను తీసుకోకూడదని భూసేకరణ చట్టం2023 చెప్తుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యుత్ ప్రాజెక్టులు, నీటి ప్రాజెక్టులు, యాదాద్రి నిర్మాణ ప్రాజెక్టుల కోసం ఇప్పటికే భూములు కోల్పోయిన అన్నదాతలు. 2023లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అలైన్మెంట్ మారుస్తాం అన్న కాంగ్రెస్ బిజెపి ముందడుగు వేస్తుందా కాంగ్రెస్ ల మాట మారుస్తుందా ఉత్తరభాగం అన్నదాతల ఆవేదన"

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి కాజా భాయి

ఉత్తరభాగాన కేంద్ర ప్రభుత్వం నిర్మించతలపెట్టిన రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం కోసం నేషనల్ హైవే అథారిటీ ప్రకటించిన మొదటి డిపిఆర్ అలైన్మెంట్, రెండవ అలైన్మెంట్ ను పారిశ్రామికవేత్తలు, రాజకీయ నాయకుల కనుసనల్లో మార్చడం, ముచ్చటగా మూడోసారి త్రీడి అలైన్మెంట్ ప్రకటించడంతో ఈ ప్రాంత అన్నదాతలు ఆందోళనబాట పట్టాదానికి సిద్ధమౌతున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల ముందు ఉధృతంగా ఉద్యమానికి సిద్ధమవుతున్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోరినప్పుడల్లా తమ విలువైన భూములను భూ సేకరణ పేరుతో తీసుకుందని, మరో మారు తమ జీవనోపాధి కోసం ఉంచుకున్న భూములు కూడా రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం తీసుకుంటే మా బ్రతుకులు పస్తులౌతాయంటూ ఆవేదన గురవుతున్నారు. గతంలో త్రిపుల్ ఆర్ మూడవ అలైన్మెంట్ను వ్యతిరేకిస్తూ చేపట్టిన ఉద్యమాన్ని పోలీసులు లాఠీచార్జి చేయడం, రైతులకు సంకెళ్లు వేసి జైలు పాలు చేయటం వంటి సంఘటనలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. 2017లో రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం చేపట్టనున్నామని కేంద్రం కోరింది, అయితే 50 శాతం నిధులను బిఆర్‌ఎస్ రాష్ట్ర ప్రభుత్వం భరించాలని నిబంధన విధించడంతో అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం 2023 లో జరగబోయే ముందస్తు ఎన్నికల దృష్ట్యా రైతుల నుండి వ్యతిరేకత వచ్చే ఆస్కారం ఉన్నందున ముందడుగు వేయకపోవడమే గాక త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణాన్ని చర్యలు

మిగతా 6లో..

# ప్రజలతో ఉండండి

- ఎవరేం చేస్తున్నారో నాకంతా తెలుసు
- నా దగ్గర మీ డాటా ఉంది..
- కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలతో ముందుకు పోదాం
- ఎమ్మెల్యేలు, మంత్రులకు సీఎం రేవంత్‌రెడ్డి దిశా నిర్దేశం
- 13న ఆస్ట్రేలియా పర్యటనకు సిఎం రేవంత్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అను నిత్యం ప్రజలతో ఉండి, వారి సమస్యల్లో భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులకు దిశానిర్దేశం చేశారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసంలో సీఎంను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం వారితో ఇష్టాగోష్టిగా ముచ్చటించారు. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ పనితీరు. ఏడాది పాలనపై ప్రజలేమనుకుంటున్నారు తదితర అంశాలపై వారితో అభిప్రాయాలను పంచుకున్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు మరింత చేరువ కావాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. నేను కూడా ప్రతి రోజూ ప్రజాప్రతినిధులతో మాట్లాడుతానని స్పష్టం చేశారు. ఎవరెవరు ప్రజలతో ఉన్నారనే పూర్తి సమాచారం తన వద్ద ఉందనీ, అందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఇప్పటికైనా ఎవరైనా అంటీముట్టనట్టు ఉంటే తమ పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలతో ముందుకు పోదామని సూచించారు.

### 13న ఆస్ట్రేలియా పర్యటనకు సిఎం రేవంత్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 13వ తేదీన ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్నారు. రాష్ట్రంలో క్రీడావిశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే ఆస్ట్రేలియాలోని క్వీన్‌ల్యాండ్ విశ్వవిద్యాలయాన్ని ఆయన పరిశీలించనున్నారు. సిఎంతో పాటు ప్రభుత్వ సలహాదారుడు జితేందర్ రెడ్డి, సిఎస్ శాంతికుమారి, ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ జయేశ్ రంజన్, స్పోర్ట్ ఎండి సోనీ బాల, స్పోర్ట్ చైర్మన్ శివసేనా రెడ్డి వెళ్లనున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఈనెల 13వ తేదీ రాత్రి ఆస్ట్రేలియా బయలుదేరి వెళతారు. 14, 15, 16, 17 నాలుగు రోజుల పాటు ఆస్ట్రేలియాలో సిఎం బృందం పర్యటించనుంది. అక్కడ క్వీన్‌ల్యాండ్ విశ్వవిద్యాలయాన్ని ఈ బృందం పరిశీలించనుంది. తిరిగి ఈనెల 18వ తేదీన సింగపూర్‌కు ముఖ్యమంత్రి బృందం అక్కడ షాపింగ్ మాల్‌ను, క్రీడా ప్రాంగణాల నిర్మాణాలను పరిశీలించనుంది. అదే విధంగా సింగపూర్‌లో జరుగనున్న పారిశ్రామికవేత్తల సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొంటారు. అనంతరం 19వ తేదీన సింగపూర్ నుంచి స్విట్జర్లాండ్‌లోని దావోస్ వెళ్లి అక్కడ 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు పర్యటించనుంది.

### దావోస్‌లో సిఎం రేవంత్ పర్యటన

దావోస్‌లో 20 నుంచి 24వ తేదీ వరకు 5 రోజుల పాటు 'ప్రపంచ ఆర్థిక వేదిక' 55వ వార్షిక సదస్సు జరగుతుంది. సిఎంతో పాటు ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ఇతర

మిగతా 5లో..



# అన్నదాతకు గుడ్‌న్యూస్

- డీఏపీ ఎరువుపై సబ్సిడీ పెంపు
- 50 కిలోల బస్తా రూ. 1350 : కేంద్ర మంత్రి వర్గం నిర్ణయం
- సబ్సిడీ కోసంరూ. 3,850 కోట్లు కేటాయింపు
- పీఎం ఫసల్ బీమా యోజన పొడిగింపునకూ ఆమోదం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

డీఏపీ ఎరువుపై రైతులకు ఇచ్చే సబ్సిడీని పెంచేందుకు కేంద్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. బుధవారం నాడిక్కడ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నేషనల్ మీడియా సెంటర్ (ఎన్‌ఎంసీ)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కేంద్ర మంత్రి వర్గ నిర్ణయాలను వెల్లడించారు. ఇకపై 50 కిలోల డీఏపీ బస్తా రూ.1350 కే లభ్యం కానుందని, కేంద్రం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా 4కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూర నుందని తెలిపారు. సబ్సిడీ ఇచ్చేందుకు అదనంగా రూ.3,850 కోట్లు కేటాయించినట్టు తెలిపారు.

మిగతా 5లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
02-01-2025


## శ్రీ బ్రహ్మసూత్ర మరకత లింగేశ్వరుడి సేవలో మోకిల సీఐ వీరబాబు గౌడ్



శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత లింగేశ్వరుడి ఆలయంలో బుధవారం మోకిల సీఐ వీరబాబు గౌడ్ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేశారు.ఆలయ ప్రధాన అర్చకులు సాయిశివ సిఐ దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు సిఐని స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి,స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు.సీఐ నూతన సంవత్సరం రోజున శివాలయాన్ని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## నూతన సంవత్సర వేడుకలలో సిపిఎం నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



నాగులవంచ గ్రామం లోని చర్చి లకు వెళ్లి నూతన సంవత్సర వేడుకలలో పాల్గొని శు భాకాంక్షలు తెలిపిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు మును కుంట్ల సుబ్బారావు, సిపిఎం పార్టీ గ్రామ 2వశాఖ కార్యదర్శి రౌతు అప్పారావు తది తరులు పాల్గొని క్యాలెండర్ను ఆవిష్కరించారు.

# నిజామాబాద్ అర్బన్ అభివృద్ధికి టియుఎఫ్ఐడిసి ద్వారా 60 కోట్లు మంజూరు

### రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు
### గతంలో కవిత ఎంపీగా నిజామాబాద్ కు చేసిన ఒక్క అభివృద్ధి పని లేదు
### అధికారం కోల్పోయిన కవిత చుట్టపు చూపుగా వచ్చి అభివృద్ధి గురించి మాట్లాడటం ఏంటి
### విలేకరుల సమావేశంలో నూడ చైర్మన్ కేశ వేణు


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిజామాబాద్ అర్బన్ అభివృద్ధికి టి యు ఎఫ్ ఐ డి సి నుంచి 60 కోట్ల నిధులు మంజూరైనట్లు నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశవ వేణు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, నూడ చైర్మన్ కేశ వేణు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి కేశ వేణు నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ నూతన సంవత్సర కానుకగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం అభివృద్ధికి అన్ని డివిజన్లో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాల కొరకు 60 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని, ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రజల తరఫున ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా అమృత్ స్కీం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కొరకు 400 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఆ పనులు త్వరలో ప్రారంభ మవుతాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోని ప్రజలకు ఇచ్చిన హామీలలో దాదాపు 80% హామీలను పూర్తి చేయడం జరిగిందని, కానీ గతంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆయన అన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత నిజామాబాద్ కు చుట్టపు చూపుగా వచ్చిన కవిత రాష్ట్రంలో, నిజామాబాద్ అర్బన్ లో అభివృద్ధి జరగడం లేదని వ్యాఖ్యానించడం, గతంలో కవిత ఎంపీగా ఉన్నప్పుడు నిజామాబాద్ లో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేయలేదని, కేవలం ముఖ్యమంత్రి కూతురుగా హోదాను మాత్రమే అనుభవించిందని, ప్రజల గురించి ఏ రోజు ఆలోచించలేదని ఆయన అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నిజాంసాగర్ ఫ్యాక్టరీ మూత పడిందని, ఆ సమయంలో ఎంపీగా ఉన్న కవిత ఏ రోజు మాట్లాడలేదని ఆన్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి షుగర్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తుందని ఆయన తెలిపారు. అదే విధంగా బిజెపి ఎంపీ అరవింద్ తనకు మోడీతో దగ్గర సంబంధం ఉందని చెప్తున్నాడని, నిజామాబాద్ పార్లమెంటులో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా తీసుకురాలేదని, కేవలం ప్రగల్భాలు పలకడానికి ఆరవింద్ సరిపోతున్నాడని, ఇకనైనా ప్రజలకు సేవ చేయాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షల వరకు పెంపు, 200 యూనిట్ల వరకు ఉ చిత విద్యుత్ అందించామని, దాదాపు 90 రైతులకు 2 లక్షలోపు రుణమాఫీ చేశామని అన్నారు. మరొక్క సారి కవిత కాంగ్రెస్ ప్రభుత్వం పై అబద్ధపు మాటలు పట్లడితే మహిళా కాంగ్రెస్ నాయకులు తరిమి కొడతారని కేశ వేణు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జావేద్ అక్రమ్, కార్పొరేటర్ ఖుద్దస్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, కార్పొరేటర్ రోహిత్, బీసీ సెల్ నగర అధ్యక్షుడు నాగరాజు, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు వినయ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ మహేష్, లవంగ ప్రమోద్, మహిళా కాంగ్రెస్ నాయకులు పద్మ, అపర్ణ, శుభం, అయ్యూబ్, ఆకుల మహేందర్, సాయి కుమార్, హరూల్ ఖాన్, ఖుద్దస్, వాలి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కిష్టయ్య విగ్రహ దాతను సన్మానించిన ముదిరాజ్ సభ్యులు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి




ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరుడైన మలిదశ తొలి తెలంగాణ అమరవీరుడు పోలీస్ కిష్టయ్య పేరు చిరస్థాయిగా నిలిచి ఉంటుందని ఎడపల్లి మండల ముదిరాజ్ సంఘం సభ్యులు పేర్కొన్నారు.పోలీస్ కిష్టయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తమ ఆలోచనకు స్పందించి విగ్రహం నెలకొల్పేందుకుగాను ఆర్థిక చేయూతను అందించేందుకు ముందుకు వచ్చిన జాన్కంపేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ్ కుమార్ గౌడ్ ను ఎడపల్లి మండల ముదిరాజ్ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎడపల్లి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సున్నపు ఒడ్డెన్న, ప్రధాన కార్యదర్శి జనార్ధన్ లు మాట్లాడుతూ.... మలిదశ తెలంగాణ ఉ ద్యమకారుడు పోలీస్ కిష్టయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పించిన తరుణంలో విగ్రహం ఏర్పాటుకు ఆర్థిక చేయూతను అందించిన విజయ్ కుమార్ గౌడ్ ను మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగిందని అన్నారు. జాన్కంపేట్, బోధన్, అలీసాగర్ కూడలి వద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ఉన్నామని,అనుమతులు లభించిన అనంతరం పోలీస్ కిష్టయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని సంఘం సభ్యులు తెలిపారు.అనంతరం విజయకుమార్ గౌడ్ మాట్లాడుతూ... అమరవీరులను స్మరించుకోవాలని ఉద్దేశంతో పోలీస్ కిష్టయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే సంకల్పం ఎంతో గొప్పదని, అమర వీరుని విగ్రహానికి ఆర్థిక చేయూత నందించినందుకు తాను ఎంతగానో గర్వపడుతున్నట్లు తెలిపారు.తనను అభినందించి సన్మానించిన మండల ముదిరాజ్ సంఘం సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి సున్నపు అశోక్, సభ్యులు ఆంజనేయులు, ఆకుల నారాయణ,గ్యాస్ లింగం,గోపి,గుండా శీను తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఏకసభ్య కమిషన్ రాక వెల్లడించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిషన్ ఈ నెల 2న (గురువారం) ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్), నిజామాబాద్ లో ఉపవర్గీకరణ, వివరణాత్మక అధ్యయనం కోసం విచ్చేస్తోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ కులానికి చెందిన వారు హాజరై, తెలంగాణ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ తో కూడిన ఏక సభ్య కమిషన్ కు దరఖాస్తులు సమర్పించవచ్చని సూచించారు.ఎస్సీ కులానికి చెందిన ప్రజాప్రతినిధులు, గెజిటెడ్,నాన్ గెజిటెడ్ ఉద్యోగులు,ఉపాధ్యాయులు, వైద్యులు, షెడ్యూల్డ్ కుల సంఘాల ,ఇతర ఉద్యోగులు,ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ కులానికి చెందిన అన్ని వర్గాల వారు హాజరై ఏకసభ్య కమిషన్ కు తమ తమ వినతులు అందజేయాలని అన్నారు.

# దేవుడు లాంటి వైద్యులే రియలెస్టేట్...?

### ప్రైవేట్ హాస్పిటల్లను అధికారులు తనిఖీలు చేసి వారిపై కఠినంగా చర్యలను తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




పర్మిషన్ లేని ప్రైవేట్ హాస్పిటల్, స్కానింగ్ సెంటర్లను, ల్యాబ్ లను ఎక్సరే సెంటర్లను సీజ్ చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ హెచ్చరించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్ స్కానింగ్ సెంటర్లు వీటిపై ఇప్పటివరకు ప్రభుత్వంగాని హెల్త్ డిపార్ట్మెంట్ గాని తనిఖీలు చెయ్యలేదన్నారు. పర్మిషన్లు లేవు అందుకే ప్రవేట్ హాస్పిటల్ లన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారులుగా మారిపోవడం వల్ల ప్రజల ప్రాణాలకు విలువ లేకుండా పోయిందని తెలిపారు. పేద ప్రజలకు జ్వరం వచ్చి దవాఖానకు పోతే ల్యాబ్ టెస్టులు ఎక్రేలు స్కానింగ్ల పేర్లతో వేల రూపాయలు దోచుకుంటున్నారు. వేళ్ళల్లో లక్షలలో ఫిక్స్ చెయ్యాలని డిమాండ్ చేస్తున్నారు. ఉ న్నోడు వైద్యం చేయించుకుంటాడు లేనోడు ప్రాణం గాలిలో కలిసిపోతుందని, సర్కారు, ప్రవేట్ హాస్పిటల్లో పై నిబంధన పెట్టాలి తనిఖీలు చేయాలని, విచ్చలవిడిగా నడుపుతున్న హాస్పిటల్ పై చర్యలను తీసుకోవాలని, పర్మిషన్ లేని హాస్పిటల్, స్కానింగ్ సెంటర్లను ల్యాబ్ లను సీజ్ చేయాలని, రియల్ ఎస్టేట్ వ్యాపార దృష్టితో నడుపుతున్న స్కానింగ్ పేర్లతో నడుపుతున్న అయ్యప్ప స్కానింగ్ సెంటర్ ను వెంటనే సీజ్ చేయాలని, మహిళలు రోగం వచ్చి స్కానింగ్ కోసం పోతే కీచకుడు ఆపరేటర్ ప్రశాంత్ కామంతో రహస్యంగా కెమెరాలను బిగించి అశ్లీల దృశ్యాలను చిత్రీకరించి ఫోన్ నెంబర్లను తీసుకొని మహిళల్ని బ్లాక్ మెయిల్ చేయడం ప్రారంభించిన ఈ కీచకుడిని కఠినంగా శిక్షించాలి, స్కానింగ్ మేనేజ్మెంట్ డాక్టర్ చంద్రశేఖర్ ను అరెస్టు చేయాలని, గత సంవత్సరం నుంసీజీ అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ఇప్పటికీ అయ్యప్ప స్కానింగ్ సెంటర్ ని సీజ్ చేయలేదని, కమిటీల పేర్లతో కాలయాపన చేయకుండా అయ్యప్ప స్కానింగ్ సెంటర్ను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పట్టారి రాములు, రాధా, బాలాజీ, రఫీక్, కిషన్, సయ్యద్ ఇర్ఫాన్, సయ్యద్ రఫీయేదిన్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక పెన్షన్ ఇప్పిస్తానని వికలాంగుడికి మోసం..

### వికలాంగుడి వద్ద పెన్షన్ డబ్బులు ఎత్తుకెళ్లిన వైనం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



పోస్టాఫీసులో వికలాంగ పెన్షన్ తీసుకొని వెళు తున్న ఓ వికలాంగుడికి 12వేల రూపాయల పెన్షన్ ఇప్పిస్తానని ఆశ చూపి పెన్షన్ డబ్బులు ఎత్తుకెల్లిన సంఘటన మంగళవారం ఎడపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉ న్నాయి...ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన గుండారం నడ్పి సాయిలు వికలాంగ పెన్షన్ కోసం మంగళవారం ఎడపల్లి పోస్టాఫీసుకు వెళ్ళాడు. నాలుగు వేల పెన్షన్ తీసుకున్న అనంతరం తన డబ్బులను లెక్క పెడుతుండగా ఆయనతో ఓగుర్తు తెలియని మాట కలిపి తనకు 12వేలరూపాయల పెన్షన్ ఇప్పిస్తానని నమ్మ బలికాడు.అనంతరం సాయిలును ఎంపీడీఓ కార్యాలయం వద్దకు తీసుకెళ్లి ఓబ్యాంక్ ఓచర్ పై సంతకాలు తీసుకుని,సాయిలు వద్ద వున్న నాలుగు వేల రూపాయల డబ్బులు తీసుకొని 12వేలు తీసుకొస్తనని చెప్పి వికలాంగుడైన సాయిలును అక్కడే కూర్చో బెట్టి అక్కడి నుండి ఉడాయించాడు.గంటల తరబడి సాయిలు అతని కోసం వేచి చూస్తుండడంతో స్తానికులు అడగగా విషయం చెప్పాడు వికలాంగుడైన సాయిలు తాను మోసపోయానని గ్రహించి జరిగిన సంఘటనపై ఎడపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు. జరిగిన సంఘటనపై ఎడపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫారసు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులనుమమండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన గురజాల ప్రశాంతి కి 24 వేల రూపాయలు, కంభం నాగేశ్వరావు కు 60 వేల రూపాయలు, దుబాకుల సత్యనారాయణ రెడ్డి 86 వేల రూపాయలు, అంబటి రంగమ్మ 60 వేల రూపాయలు, షేక్ సైజులు 45 వేల రూపాయలు చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంభం వీరభద్రం నూతన సంవత్సరం రోజు అందజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముత్తినేని వెంకటేశ్వర్లు, ఆలస్యం బసవయ్య ,ఎల్లంపల్లి చిన్న అప్పారావు ,కంభం నాగేశ్వరరావు, వెచ్చా మంగయ్య ,నెల్లూరు రమేష్, అంబటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. చెక్కులను అందుకున్న లబ్ధిదారులు బట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలియజేసినారు.

# 26వ రోజుకు చేరుకున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

### సంఘీభావం తెలిపిన ఉపాధ్యాయ సంఘాలు నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిజామాబాద్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె 26వ రోజు చేరుకుంది. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజు భూపేందర్ మాట్లాడుతూ తమ న్యాయపరమైన రెగ్లరైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని తెలియజేశారు. ముఖ్యంగా నిన్న జరిగిన చర్చల్లో ఆర్థికపరమైన అంశాలపై స్పష్టతనివ్వకపోవడంపై సమగ్ర శిక్ష ఉద్యోగులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారని, దయచేసి ప్రభుత్వ అధికారులు రెగ్యులరైజేషన్ ప్రాసెస్ ప్రారంభించాలని కోరారు. ముఖ్యంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపడుతున్న సమ్మె కార్యక్రమానికి సంఘీభావం తెలియజేయడానికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉపేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, హరికృష్ణ, మహేష్ రెడ్డి, మహేష్ కులకర్ణి, వేణుగోపాల్ రావు, మోహన్, రామకృష్ణా రెడ్డి, రాంప్రసాద్, గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర బాధ్యులు మరిపెల్లి భూపతి, అశోక్, యుటిఎఫ్ నాయకులు సత్యానంద్, జిల్లా అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి గంగాధర్, మల్లేష్, సాయన్న, ఆనందం, గంగాధర్, జనార్ధన్, భోజన్న, రాజారాం, శంకర్, ఎస్టీటీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి గంగ ప్రసాద్, శ్రీనివాస్, ముత్యం రెడ్డి, రఘు, భోజన, ప్రెసిడెంట్ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్, జయ సాగర్, గంగాధర్, నిజామాబాద్, కరీంనగర్, పట్టాభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థి శారదా గోనె, తదితరులు సంఘీభావం తెలియజేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
02-01-2025
3

# బీసీ మహాసభ పోస్టర్ విడుదల చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

**కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల్లో 42%**
**బీసీ కులాలకు రిజర్వేషన్ల అమలుకు 3న**
**ఇందిరా పార్కు వద్ద భారీ సభ**
**మద్ధతు ప్రకటించిన సర్పంచ్ ల సంఘం**
**జేఏసీ, తెలంగాణ విద్యార్థి జేఏసీ**
**జిల్లాల నుంచి భారీ స్పందన**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తడితేవడానికి తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీసీ మహాసభ పోస్టర్ ను ఆ సంస్థ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బుధవారం విడుదల చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్ తో సావిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఈ నెల 3వ తేదీన ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ పేరిట తెలంగాణ జాగృతి సంస్థ భారీ సభను తలపెట్టనుంది. ఈ బీసీ మహాసభకు తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ, తెలంగాణ విద్యార్థి జేఏసీతో పాటు మరిన్ని ప్రజా సంఘాలు, కుల సంఘాలు మద్దతు ప్రకటించాయి. బీసీల కోసం పోరాటం చేస్తున్న ఎమ్మెల్సీ కవితకు తాము వెన్నుదన్నుగా నిలుస్తామని ఆ సర్పంచ్ ల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ప్రకటన చేశారు. తాము పెద్ద సంఖ్యలో మహాసభకు హాజరవుతాయని, తమ హక్కులను సాధిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం కాలయాపన చేసే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా కూడా బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయలేదని చెప్పారు. కాబట్టి కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయడం, రిజర్వేషన్ల పెంపు ప్రధాన డిమాండ్లుగా తాము మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బీసీ మహాసభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కవిత పిలుపు నిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ముందు బీసీ మహాసభ పోస్టర్లను తెలంగాణ విద్యార్థి జేఏసీ ప్రదర్శించింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపునకు ఎమ్మెల్సీ కవిత చేస్తున్న కృషికి తాము మద్ధతు ప్రకటిస్తున్నామని, విద్యార్థి లోకమంతా ఎమ్మెల్సీ కవిత చేపడుతున్న కార్యక్రమల్లో పాల్గొంటామని ప్రకటించారు. కవిత నివాసంలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు బొల్లా శివశంకర్, పెంట రాజేష్, సుంకోజు కృష్ణమాచారి, ఆలకుంట్ల హరి, కుమారస్వామి, విజేందర్ సాగర్, రాచమల్ల బాలకృష్ణ, కోళ్ల శ్రీనివాస్, సాల్వాచారి, మురళి, నిమ్మల వీరన్న, లింగం, అశోక్ పాల్గొన్నారు.

## కేటీఆర్ కు గ్రీటింగ్స్ తెలియజేసినమాజీ ఎమ్మెల్యే బీగాల



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని కేటీఆర్ నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఫ్లవర్ బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నాగులవంచ రైల్వే కాలనీలో చెక్కులు పంపిణి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

సి. ఎం ఆర్. ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన కాంగ్రెస్ నాయకులు నాగులవంచ రైల్వే కాలనీ గ్రామానికి చెందిన కొలికపొంగు వరప్రసాద్ కి డిప్యూటీ సి. ఎం మల్లు భట్టి విక్రమార్క సిఫారస్ మేరకు మంజూరు అయిన సి. ఎం ఆర్. ఎఫ్ 22500/ రూపాయల చెక్కును పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో రైల్వే కాలనీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంపెల్లి శేషగిరిరావు, నాగులవంచ గ్రామ అధ్యక్షుడు కంభం వీరబాద్రం, ముత్తినేని వెంకటేశ్వర్లు , వెచ్చ మంగ ,మాజీ వార్డు మెంబర్స్ గంధం వెంకటరత్నం, గంట నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఏఎస్పీకి పుష్ప గుచ్ఛం అందజేస్తున్న బిక్కనూర్ సిఐ



టైమ్ ఆఫ్ వార్త - బిక్కనూర్

కామారెడ్డి ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన చైతన్య రెడ్డిని సిఐ సంపత్ కుమార్ బుధవారం కలిసి పుష్ప గుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఏఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణ కోసం పోలీస్ సిబ్బంది అంకిత భావం పని చేస్తారని సూచించారు సర్కిల్ పరిధిలో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసు కుంటామని ఆమె సూచించారు .

## నూతన సంవత్సర ముగ్గుల్లో పాల్గొన్న మహిళలు

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



బిక్కనూరు మండలంలోని గ్రామాల్లో మహిళలు నూతన సంవత్సర సందర్భంగా మహిళలు ఉదయాన్నే ఇంటి ముందర ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. పలువురికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేవదర్శనార్థం గుడిలోకి వెళ్లి పూజలు నిర్వహించారు.

## పోచారం తండాలో ఇద్దరికీ బ్యాంకు ఉద్యోగాలు..





టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలంలోని పోచారం తండాలో ఇద్దరు బ్యాంకు ఉద్యోగాలు సాధించారు. మాజీ ఉపసర్పంచ్ బలరాం నాయక్ కూతురు సుమలతకు పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఉద్యోగం వచ్చింది. రైతు గోప్య కొడుకు చరణ్ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో జాబ్ సాధించాడు. ఈ సందర్భంగా తాండావాసులు కుటుంబ సభ్యులను అభినందించారు.

## జీవితంపై విరక్తితో ఒకరి ఆత్మహత్య..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జీవితంపై విరక్తితో ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన నసురుల్లాబాద్ మండలం సోమేశ్వర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ లావణ్య తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన షేక్ గౌస్ (45) మద్యానికి బానిసై జీవితంపై విరక్తితో మంగళవారం రాత్రి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# నైపుణ్య అభివృద్ధికి శిక్షణ అవసరం






**ఎన్నారై, రామ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు నోముల రామచంద్ర రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఉపాధి కోసం యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అవసరమని ప్రముఖ ఎన్నారై రామ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు నోముల రామచంద్రారెడ్డి అన్నారు. స్నేహ సొసైటీ స్వచ్ఛంద సంస్థ పై ఉన్న నమ్మకంతో వయో మానసిక దివ్యాంగుల ఉన్నతి కోసం వృత్తి శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆయన తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను దివ్యాంగ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, ప్రముఖ ఎన్నారై నోముల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులతో కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువతకు నైపుణ్యాభివృద్ధి అవసరమని తెలిపారు. దివ్యాంగుల వయో మానసిక దివ్యాంగుల ఉన్నతి కోసం తన వంతు బాధ్యతగా వృత్తి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు తన వంతుగా లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని తెలిపారు. ఈ ఈ వృత్తి శిక్షణా కేంద్రంతో మానసిక దివ్యాంగులు వారి కాళ్లపై వారు నిలబడగలుగుతారని ఆయన తెలిపారు. వృత్తి శిక్షణా కేంద్రాన్ని స్నేహ సొసైటీలో ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. స్నేహ సొసైటీ పై ఉన్న నమ్మకంతో ఎంతోమంది దివ్యాంగులు ఉన్నత శిఖరాలు అధిరోహించారని అన్ని పరిగణలోకి తీసుకొని ఈ వృత్తి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. అనంతరం స్నేహ సొసైటీలో ఆశ్రయం పొందుతున్న ఆరుగురు అనాధ దివ్యాంగులకు సంవత్సరం సందర్భంగా వారికి ద్వారా కేక్ కట్ చేశారు. అనాధ దివ్యాంగుల్లో సైతం మానసిక ధైర్యం పెంచి, ఆత్మ న్యూన్యత భావన తొలగించి వారిలో మనోధైర్యం పెంచేందుకు స్నేహ సొసైటీ కృషి చేయడం వారి పనితీరుకు నిదర్శనం అన్నారు. అనాధ దివ్యాంగుల అయినప్పటికీ వారికి నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పుట్టినరోజు వేడుకలు జరపడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మానసిక దివ్యాంగులు అందులో యోగా,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నూతన సంవత్సర వేడుకల్లో స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి, కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్మయి, రామ్ నోముల చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి వాసు గౌడ్, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ జీవన్ దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులకు భూమి పూజ

**చేసిన మాజీ సర్పంచ్ భాస్కర్ మాజీ ఏఎంసీ చైర్మన్నర్సింహులు**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం కాదులాపూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ భూమి పూజ చేసిన అంబేద్కర్ సంఘం కమిటీ సభ్యులు హాజరైనా ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య, కామారెడ్డి జిల్లా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గైని రవి మాట్లాడుతూ బాన్సువాడ మండలంలోని మారుమూల గ్రామమైన కాదులాపూర్ గ్రామంలోఅంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నటువంటి అంబేద్కర్ సంఘ సభ్యులకు ఆ గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న జయంతి కంటే ముందే అందర్నీ సమన్వయం చేసుకొని అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను పూర్తి చేసి అంబేద్కర్ విగ్రహావిష్కరణ ప్రారంభోత్సవం భారీ ఎత్తున నిర్ణయించుకుందామని గ్రామస్తులతో అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ భాస్కర్, బాన్సువాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నేరె నరసింహులు, అంబేద్కర్ సంఘం కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గైని రవి, బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు, గ్రామం అంబేద్కర్ సంగం అధ్యక్షులు దాదేకర్ సురేష్, మండల అంబేద్కర్ సంగం నాయకులు పోతురాజ్ సాయిలు, దేశాయిపేట్ గ్రామఅంబేద్కర్ సంగం అధ్యక్షులు న్యాల కంటి గంగాధర్, గ్రామ మాజీ వార్డ్ మెంబర్ పత్రు బాబు, కుల పెద్దలు పుండరిక్, సంతోష్, తదితరులు, పాల్గొన్నారు.

## దురికిలో నూతన సంవత్సరంలో విషాదం..

**ఒకరు మద్యం అతిగా సేవించి... మరొకరు పురుగుల మందు సేవించి**
**చికిత్స పొందుతూ మృతి...**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

నూతన సంవత్సరం బాన్సువాడ నియోజకవర్గం నసూర్లాబాద్ మండలం దుర్గి గ్రామంలో విషాదం నింపింది. నూతన సంవత్సరం సందర్భంగా పురం ధనుంజయ్ అనే యువకుడు మద్యాన్ని అతిగా సేవించి మద్యం షాపు ముందే పడి మంగళవారం రాత్రి మృతి చెందాడు. ఈ యువకుడికి గతంలో పెళ్లి జరిగింది .మద్యానికి బానిస కావడం వల్ల భార్య విడాకులు తీసుకుని వెళ్లిపోయింది. మంగళవారం రాత్రి అతిగా మద్యం సేవించి పడి మృతి చెందాడు. సంతోష్ అనే యువకుడు పక్షం రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నమునకు పాల్పడ్డాడు. పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉన్న సంతోష్ ను నిజాంబాద్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు .బుధవారం ఉదయం చికిత్స పొందుతూ సంతోష్ మృతి చెందారు. ఒకే గ్రామంలో ఇద్దరు నూతన సంవత్సరంలో మృతి చెందడం వల్ల ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## పెంచిన హమాలీ రేట్ల జీవోను విడుదల చేయాలని నిరవధిక సమ్మె ప్రారంభం..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ సివిల్ సప్లై హమాలీలు వ్యవసాయ మార్కెట్ యార్డులో గల ఎంఎల్ఎస్ పాయింట్ గోదాము ముందు సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం నాడు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు హమాలీల నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సమ్మెను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీల ఎగుమతి దిగుమతి క్వింటాలుకు 29 రూపాయలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. హమాలీలకు పని భద్రత కల్పించాలని, బోనస్ స్వీటు డబ్బులు పెంచాలని, కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, సొంత గోదాములు నిర్మించాలని డిమాండ్ చేశారు. హమాలి రేట్లు మరియు ఇతర సమస్యలు పరిష్కరిస్తానని సంబంధిత శాఖ అధికారులు హామీ మాత్రమే ఇచ్చారని ఆయన తెలిపారు.. సివిల్ కార్పొరేషన్ శాఖ అధికారులు స్పందించి జీవో విడుదల చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. జీవో విడుదల కొరకు ఐక్యంగా హమాలి కార్మికులు వివిధ రూపాలలో జరిగే ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు.జీవో వెంటనే విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై హమాలీలు ఈరోజు నుండి నిరవధిక సమ్మెకు పూనుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టి సాయిలు, గంపల సాయిలు,భూమయ్య,రాపర్తి సాయిలు,రేంజర్ల హనుమాన్లు, ధర్మం సాయిలు పాల్గొన్నారు

## గోవర్ధిని గోషాలలో షెడ్డు నిర్మాణానికి 40,000 విరాళం ప్రకటించిన కైలాస్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



కైల శ్రీనివాస్ టీచర్ బాన్సువాడ తిరుమలాపూర్ శివారులో గల గోవర్ధని గోశాలలో ఆవులకు గ్రాసము కొరకు షెడ్డు ఏర్పాటుకు గాను తన వంతు సహాయంగా 40 వేల రూపాయలు మన ఆలయ దర్శనం సభ్యుల ద్వారా సమర్పించారు. వీరికి గోలక్ష్మి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ఇలాగే దైవ కార్యక్రమంలో ఎల్లప్పుడూ ముందుండుటకు కావలసిన ధన, ధాన్య, మనోబలము మె.ప్రసాదించాలని గోమాతను కోరుచున్నాము. వీరికి మా ఆలయ దర్శనం హిందూ సమాజం ఐక్యత సంస్థ తరపున ప్రత్యేక అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గోవర్ధిని గోశాల నిర్వాహకులు,ఆలయ దర్శనం బాన్సువాడ యూనిట్ ప్రతినిధులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్ GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 02-01-2025


# స్మశాన వాటికకు దారేది...







**టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి**

ఎడపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ శివారులో ఉన్న స్మశాన వాటికకు వెళ్లాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్ని నెలలుగా దారి లేక ప్రజలు నాన నరక యాతన అనుభవిస్తున్నారు.గ్రామ శివారులో డి46 కెనాల్ పై నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి వద్ద నుండి పాత రహదారి ఉన్న ప్రాంతంనుండి నడవడానికి కూడా వీలు లేకపోవడంతో గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.బ్రిడ్జి పనులు కొనసాగకుండా ఉండడంతో ఎవరైనా మరణిస్తే కనీసం నడవడానికి కూడా రహదారిలేని దీనస్థితి.పైపులు వేసి మొరం వేయకుండా విడిచిపెట్టడంతో స్మశాన వాటికకు వెళ్లాలంటే నరక ప్రాయంగా మారిందని, స్మశాన వాటికకు మాత్రమే కాకుండా పంటపొలాల్లోకి, పాల డైరీలో పాలు విక్రయించేందుకు వెళ్లే పాడి రైతులు సైతం ఇబ్బందులు పడుతున్నారని,కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా ఆదారి గుండా వెళ్లే జనాలు అనేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు.నడవడానికి వీలు లేకున్నా ఇప్పటివరకు అధికారులు పట్టించుకుంటలేరన్న దీన పరిస్థితి నెలకొందని ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి బ్రిడ్జి వద్ద నడిచేందుకు వీలుగా మార్గానికి తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని బ్రాహ్మణపల్లి గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు కోరుతున్నారు.

## బిక్కనూర్ టోల్ ప్లాజా వద్ద వాహనదారులకు అవగాహన



### జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్**

రోడ్డు భద్రతా మహోత్సవాల్లో భాగంగా వాహనదారులకు అధికా రులు అవగాహన కల్పించారు. బుధవారం బిక్కనూర్ టోల్ ప్లాజా వద్ద జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధారణ, సీట్ బెల్ట్ ధరించడంపై పలు సూచనలు చేశారు. వాహనదారులకు పూలు అందజేస్తూ ప్రతి ఒక్కరు నిబంధనలను పాటించాలని సూచించారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ద్విచక్ర వాహనాలు హెల్మెట్ పెట్టుకొని ప్రయాణం చేయాలని, ఫోర్ వీలర్ దారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడకూడదు అన్నారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలను నివారిద్దమన్న ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఐ బిక్షపతి, నాగలక్ష్మి, అశోక్, రవాణా శాఖ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**

బాన్స్వాడ మండల కేంద్రంలోని బీడీ కార్మికుల కాలనీలో బాలల గణేష్ మండలి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లాపాపలతో కలిసి బాలల గణేష్ మండలి కుటుంబాలు అందరూ కలిసి ఆటపాటలతో పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికి విందు వినోదాల మధ్య కేకు కట్ చేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బాన్స్వాడ మండల కేంద్రంలో బాలల గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో అందరూ కలిసి గేటెడ్ కమ్యూనిటీ విధంగా ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పిల్లలతో సహా అందరూ పాల్గొని కార్యక్రమానికి వన్నెతెచ్చారు.

# ప్రారంభమైన సివిల్ సప్లై హమాలీల సమ్మె

### ప్రారంభించిన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**




జిల్లా వ్యాప్తంగా సివిల్ సప్లై కార్పొరేషన్‌లో పనిచేస్తున్న హమాలీలు, స్వీపర్లు సమ్మెను ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓమయ్య మాట్లాడుతూ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లో గత అనేక సంవత్సరాలుగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి హమాలీలు స్వీపర్లకు సంబంధించిన రేట్ల ఒప్పందం కార్పొరేషన్ రాష్ట్ర కమిషనర్, సివిల్ సప్లై మినిస్టర్ తో చేసుకోవడం జరుగుతుందని అన్నారు. కార్మికుల గత ఒప్పందం 2023 డిసెంబర్ 31తో ముగిసిందని, జనవరి 1 2024తో నూతన ఒప్పందం అమల్లోకి రావలసిన ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల యూనియన్ నాయకత్వంతో మాట్లాడకపోవడంతో అనేక సందర్భాల్లో పోరాటాలు చేసిన సందర్భంగా దిగివచ్చిన ప్రభుత్వం అక్టోబర్ 4వ తేదీన చర్చలు రాష్ట్ర కమిషనర్ చౌహన్ నాయకత్వంతో చర్చలు జరిపి ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని, కానీ ఒప్పందానికి సంబంధించిన జీవోను ఇవ్వటంలో నిర్లక్ష్యం చేయటంతో అక్టోబర్ నుంచి అనేక సందర్భాల్లో కమిషనర్ సంబంధిత అధికారులను కలిసిన ప్రయోజనం లేకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో ఈరోజు నుంచి రాష్ట్రవ్యాప్తంగా, నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా కార్మికులు సమ్మెకు దిగడం జరిగిందన్నారు. ఇప్పటికైనా కమిషనర్, ప్రభుత్వం దిగొచ్చి ఒప్పందం చేసుకున్న జీవోను వెంటనే విడుదల చేసి బకాయి వేతనాలను ఏరియర్స్ తో సహా 2020 నాలుగు జనవరి 1 నుంచి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం జి ఓ ఇచ్చేంతవరకు మే కొనసాగుతుందని ప్రజలకు విద్యార్థులకు కలిగే అసౌకర్యానికి రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై కార్పొరేషన్ కమిషనరే బాధ్యత వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు టి. చక్రపాణి, డాటా ఎంట్రీ ఆపరేటర్ల సంఘం నాయకులు పవన్, యూనియన్ నాయకులు దేవేందర్, కైసర్, నాగరాజ్, జావీద్, రాజు, వాజిద్, చంద్రమ్మ, సాయిలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శాస్త్ర అన్న ప్రసాద సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభమైన అన్న ప్రసాద వితరణ మహోత్సవం



**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**

శ్రీ శాస్త్ర అన్నప్రసాద సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేరళలోని తమ్మన పట్టి గ్రామం అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ మహోత్సవాన్ని చంద్రశేఖర్ గురుస్వామి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ గురుస్వామి మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ చేద్దామని సంకల్పంతో, భక్తుల సహకారంతో అన్నప్రసాద వితరణ చేయడానికి కామారెడ్డి జిల్లా నుండి దాదాపు 35 మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చారని ఆయన తెలిపారు. జనవరి 1 నుండి 15వ తేదీ వరకు అన్న ప్రసాద వితరణ మహోత్సవం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు .భక్తులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రికి అల్పాహారాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. అయ్యప్ప స్వామికి పూజలు ప్రారంభించి పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు భాను దాస్ రావు కులకర్ణి, విజయ భాస్కర్ రెడ్డి, దత్త రామిరెడ్డి, లక్ష్మారెడ్డి ,కాంత్ రెడ్డి, నరేందర్ రెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.

## ఆకలి అందరిదీ గ్రూప్ నిరుపేద కుటుంబానికి సహాయం



**టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని**

ఆకలి అందరిదీ గ్రూప్ ద్వారా తోటి స్నేహితులము అందర కలిసి చిన్నమండవ గ్రామంలో ఒక దిక్కు మొక్కు లేని ఒక నిరుపేద కుటుంబానికి మా వంతుగా సహాయం చేయడం జరిగింది.

## నూతన సంవత్సర వేడుకలలో బిఆర్ఎస్ నాయకులు



**టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని**

చింతకాని మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజుతో కలిసి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ని కలిసి కేక్ తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు , పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

### తెలిపిన మునుగోడు నియోజకవర్గ ముస్లిం మైనారిటీ నాయకులు ఎండి.రహీం షరీఫ్..

**టైమ్స్ ఆఫ్ వార్త – మునుగోడు**
**రిపోర్టర్ గజం శ్రవణ్**



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్ హైదరాబాదులో కలిసి పుష్పాంజలితో శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీ సోదరులకు అనునిత్యం అందుబాటులో ఉంటారని పేర్కొన్నారని తెలిపారు.

## ఆలయాలకు పోటెత్తిన భక్తులు..

### కిక్కిరిసిన టెంపుల్స్ పార్కులు..



**టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి**

కొత్త ఏడాది తొలిరోజు భగవంతుడి ఆశీర్వాదం తీసుకుంటే ఏడాదంతా మంచే జరుగుతుందన్న ఆశతో జనం ఆలయాలకు పోటెత్తారు.మంగళవారం అర్ధరాత్రి వరకు వేచిచూసి నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికిన ప్రజలు..బుధవారం తెల్లవారుజాము నుంచే దైవానికి పూలు, పండ్లు,కొబ్బరికాయలు సమర్పించి మనసారా మొక్కుకోవడం మొదలు పెట్టారు.దాంతో ఆలయాలు, పార్కులు భక్తులతో, పర్యాటకులతో కిక్కిరిసిపోయాయి. ఆలయాల్లో పూజలతో ఆధ్యాత్మిక కళను సంతరించుకున్నది. ఆలయాలకు వచ్చిపోయే భక్తులతో రోడ్లన్నీ కళకళలాడాయి. ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులోని ప్రఖ్యాత శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో కొత్త సంవత్సరం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.అలాగే సారంగపూర్ హనుమాన్ ఆలయం,బోధన్ లోని శ్రీ ఏకచక్ర ఆలయంతో పాటు పలు ఆలయాలు కూడా భక్తులతో కిటకిటలాడాయి.అక్కడ నిర్వహించిన హారతి, ప్రత్యేక పూజలు కార్యక్రమాన్ని వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.అలాగే ఠానాకలాన్ శివారులోని అలీసాగర్ ఉద్యాన వనానికి జాన్కంపేట్ గ్రామ శివారులోని అశోక్ సాగర్ ఉద్యాన వనంలు పర్యాటకులతో కిటకిటలాడాయి. కుటుంబీకులతో వచ్చిన పర్యాటకులు సాయంత్రం వరకు ఎంజాయ్ చేసారు.



## ఈ కొత్త సంవత్సరం సరికొత్త ఉత్సాహాన్ని నింపాలి

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి**



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. నూతన సంవత్సరం పురస్కరించుకొని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ని వారి నివాసంలో కూకట్ పల్లి నియోజకవర్గం డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సరం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ జరిగిపోయిన సంవత్సరంలో ఏం చేశాము అని సమీక్షించుకుని, గెలుపోటములని, మానావమానాలని, బేరీజు వేసుకుని, తమ లక్ష్యాలని, లక్షసాధన మార్గాలని నిర్ధారించుకుని, పనికి రానివాటిని పక్కకి పెట్టి, అవసరమైన వాటిని చేపట్టానికి నిర్ణయించుకోవలసిన సమయం ఇది అనిఅన్నారు. నూతన సంవత్సరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అంత సుఖ సంతోషాలతో ఉండాలని... పార్టీ పటిష్టతకు మరింత పాటు పడాలని సూచించారు. ప్రజలు నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని, ఆశలు ఆశయాలూ తీర్చే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తురారన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, మొయినుద్దీన్, కుక్కల రమేష్, మేకల రమేష్, మహేష్ యాదవ్, ఏ, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు రమాదేవి, సంధ్య, రాష్ట్ర మహిళా నాయకురాళ్లు జ్యోతి, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు విజయలక్ష్మి, జ్యోతి, కృష్ణవేణి, జోజోమ్మ, రజిత, భారతమ్మ, సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్ గౌడ్, పులి శివకుమార్ గౌడ్, అక్తర్, సుంకన్న, ప్రకాష్ ముదిరాజ్, శేఖర్ గజానంద్, మాదిరి శ్రీను, బందీగా బాలనరసింహ, నరేష్, సలీం, జెల్ల శివ, తరుణ్ గౌడ్, అరుణ్ గౌడ్, అరుణ్ పిళ్ళై, షాహెన్న తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు....

TIMES OF VARTHA (02-01-2025)MAAD_times of varha main (13-2).qxd 1/2/2025 5:36 AM Page 5



## రైతు భరోసాకు షరతులా?:హరీశ్‌రావు

సిఎం రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, చివరకు అందరికీ అన్నం పెట్టే రైతుకు కూడా రైతు భరోసా కోసం షరతులు పెట్టే దుస్థితి దాపురించిందని మాజీ మంత్రి , సిద్దిపేట ఎంఎల్ఎ హరీశ్‌రావు విమర్శించారు. సంగారెడ్డిలోని ఎంఎల్ఎ కాంపు కార్యాలయంలో బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ బతుకు మారుస్తామని అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ఈ ఏడాది కాలంలో టిఎస్ లోగోను టిజిగా మార్చారని, చిహ్నం, విగ్రహాలు, పోలీస్‌ల లోగోలు మార్చుడు తప్ప ప్రజల మేలు కోసం చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి, ఆర్థిక మంత్రి కలిసి రైతు భరోసాకు కోతలు పెట్టేందుకు కుస్తీలు పడుతున్నారని వ్యాఖ్యానించారు. రైతు భరోసాకు రైతులు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలని చెప్పడం రైతులను అవమానించడం కాదా? అని మండిపడ్డారు. కొండలు, గుట్టలకు రైతు భరోసా ఇచ్చేది లేదని చెప్పడం దుర్మార్గమని మండిపడ్డారు. కొండలు, గుట్టలను సాగు చేస్తున్నది గిరిజనులు, ఆది వాసీలేనని, వారికి అన్యాయం చేయడం దారుణమని అన్నారు. వాన కాలం, యాసంగి కలిపి ఎకరానికి రూ.15 వేల చొప్పున రైతులకు ఇవ్వాలని తమ పార్టీ డిమాండ్ చేస్తున్నదని అన్నారు. పత్తి సాగు చేసే రైతుకు పెట్టుబడి సాయం ఒకసారి మాత్రమే చేస్తామని ప్రభుత్వం లీకులు ఇస్తున్నదని ఆరోపించారు. పసుపు, అల్లం, చెరుకు రైతులకు ఏడాదికి ఒక సారి మాత్రమే భరోసా ఇస్తామంటే, వారి కడుపు కొట్టడమే అవుతుందని ఆరోపించారు. 'సిఎ గారు%ౌ%మీ మాట నమ్మి రెండు లక్షలపైనున్న రుణాలను అప్పు తెచ్చి కట్టిన రైతులకు ఇంకా రుణ మాఫీ కాలేదు' అని గుర్తు చేశారు. వ్యవసాయ కూలీలకు 28వ తేదీనే రూ.12 వేలు ఇస్తామని చెప్పి మాట తప్పారని ధ్వజమెత్తారు. కోత పెట్టేందుకు వారి సంఖ్యను తగ్గించేందుకు కుట్ర చేస్తున్నారని అన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్లు విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

- ప్రమాద రహిత యాదాద్రి జిల్లాగా పేరు తెచ్చేందుకు కృషి చేయాలి
- రోడ్డు భద్రతల పై అవగాహన పెంచుకోవాలి
- 45 సంవత్సరాలు దాటిన డ్రైవర్లు కంటి పరీక్షలు నిర్వహించుకోవాలి
- సాయికృష్ణ జిల్లా రవాణా శాఖ అధికారి పిలుపు






టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ప్రజా రవాణా లో విశిష్ట సేవలను అడిస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు అంకితభావంతో విధులు నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా రవాణా శాఖ అధికారి సాయి కృష్ణ కోరారు. దేశ వ్యాప్తం గా ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు జరుపుకునే జాతీయ రోడ్డు భద్రతా వారుత్సవాలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్లతో ఆయన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్ల చేతిలో బస్సులో ప్రయాణిస్తున్న 50 నుండి 70 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడేందుకు విధి నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ డ్రైవింగ్ చేయాలని కోరారు. అంతేగాక ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండడమే గాక ప్రమాదాలు చోటు చేసుకోకుండా పలు జాగ్రత్తలు పాటిస్తూ ఆర్టీసీ బస్సులను నడపాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్టీసీ నిబంధనల మేరకు విధులు నిర్వహిస్తు 45 సంవత్సరాలు దాటిన ప్రతి డ్రైవర్ తార్నాకలో కలిగి ఉన్న ఆర్టీసీ సూపర్ స్పెషాలిటీ దవఖానలో కంటి పరీక్షలతో పాటు కలర్ బ్లైండ్నెస్ టెస్ట్, సైట్ లిమిట్ టెస్ట్, గుండెకు సంబంధించిన టుడి ఏ ఈకో టెస్ట్ తో పాటు మెంటల్ డిసార్డర్ టెస్ట్ లను నిర్వహించుకుని ఆ ఆసుపత్రి డాక్టర్లు అందజేసిన అర్హత పత్రాలను సంబంధిత డిపో మేనేజర్లకు ప్రతి సంవత్సరం సమర్పించాలని ఆయన కోరారు. అదేవిధంగా డిపో మేనేజర్ కూడా డ్రైవర్ల స్థితిగతులు వారి మానసిక స్థితిగతులు, వ్యవహార శైలిపై నిత్యం పరీక్షిస్తూ ఉండాలని కోరారు. బస్సులు నడిపేట ప్పుడు ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లు పాటించాల్సిన జాగ్రత్తలపై ఆయన డ్రైవర్లకు వివరించారు. రాష్ట్రంలో రెండవ తిరుపతిగా పిలుచుకునే శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఉన్న యాదాద్రి ఆర్టీసీ బస్ డిపో ను రాష్ట్రంలోనే ప్రమాద రహిత డిపో గా గుర్తింపు తేవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. యాదగిరిగుట్ట కొండపై కలిగి ఉన్న ఘాట్ రోడ్డులో చోటు చేసుకున్న ప్రమాదంలో ప్రాణ నష్టం జరుగకుండా అప్రమత్తంగా వ్యవహరించిన తీరును ప్రశంసిస్తూ యాదగిరిగుట్ట డిపో డ్రైవర్ నరసింహ ను అభినందించి శాలువాతో సత్కరించారు. యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల జరుగకుండా తీసు కుంటున్న చర్యల గురించి వివరించారు. అనంతరం ఆర్టీసీ సిబ్బంది తో కలిసి "జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2025" స్టిక్కర్లను, బ్యానర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఇమ్రాన్, ఆర్టీసీ అసిస్టెంట్ ఇంజనీర్ హనుమా నాయక్, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్, యాదగిరిగుట్ట డిపో డ్రైవర్లు, కండక్టర్లు మరియు గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డిని కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కూకట్ పల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసిన కూకట్ పల్లి నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు,టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఏంఏ , ఎల్ ఎల్ ఏం వారి నివాసంలో నూతన సంవత్సరం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జి బండి రమేష్ ని నూతన సంవత్సరం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు...

## బాన్సువాడలో ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్ల ఆగడాలు అరికట్టాలి




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలో ప్రైవేట్ అంబులెన్స్ పేషంట్ల కోసం ఒకేసారి మూడు, నాలుగు, అంబులెన్సులు తీసుకువచ్చి పెడుతున్నారు. కమిషన్ల కోసం పేషంట్లను ఇతర ఆసుపత్రిలకు తరలిస్తూ అంబులెన్స్ డ్రైవర్లు ఆసుపత్రి సిబ్బందితో గొడవకు దిగుతున్నారు. క్రమసంఖ్యలో రావాల్సిన అంబులెన్సులు ఇష్టానుసారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోకి తీసుకువచ్చి పేషంట్ల ను నేను తీసుకెళ్తా నేను తీసుకెళ్తా అంటూ గొడవకు దిగుతున్న ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్లు ఓనర్లు అంబులెన్స్లపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు.

## శ్రీవారి ఆలయంలో అంగరంగ వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు..

### కన్నుల పండుగగా పల్లకి సేవ...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



నూతన సంవత్సర సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గం లోని ప్రముఖ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం తిమ్మాపూర్ శివారులోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో పక్షం రోజుల నుంచి అంగరంగ వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు కొనసాగుతున్నాయి. వేద పండితులు నందకిషోర్ అభిషేక్ ఆధ్వర్యంలో ఈ ధనుర్మాస ఉత్సవాలు ఉదయం నాలుగు గంటల నుంచి ఆలయంలో కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాలలో పాల్గొనడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఉదయం నాలుగు గంటల నుంచి ధనుర్మాస ఉత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహించారు. బీర్కూర్, తిమ్మాపూర్ ,బైరాపూర్, నిజామాబాద్, బోధన్, కిష్టాపూర్, నసురుల్లాబాద్, ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. అనంతరం పల్లకి సేవ నిర్వహించారు. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మహిళలు కోలాటాలు చేస్తూ పాటలు పాడుతూ నడుస్తుండగా పల్లకి సేవ కొనసాగింది. మహిళల కోలాటాలు ధనుర్మాస ఉత్సవాల్లో ఎంతో ఆకట్టుకుంది .అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదం అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తిమ్మాపూర్ యువత, మహిళలు, వెంకటేశ్వర స్వామి భక్తులు తదితరులు, పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డికి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పోచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని బుధవారం జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో ఆంగ్ల నూతన సంవత్సర 2025 సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి,జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ , కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ జెడ్పీటీసీ దావుల

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం



సూర్యాపేట క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి వర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, నల్లగొండ పట్టణంలో తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డా. గాదరి కిశోర్ కుమార్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ జడ్పీటిసి దావుల వీరప్రసాద్ యాదవ్

## అమ్మడం ఇష్టం లేక చంపేశా

### నా అక్కాచెల్లెళ్లను హైదరాబాద్‌లో విక్రయించడానికి కుట్రలు

### వారిని రక్షించుకోలేకే హతమార్చా

### తల్లి, నలుగురు అక్కాచెల్లెళ్లను హతమార్చిన నిందితుడి వాంగ్మూలం

### లక్నోలో సంచలనం

**హైదరాబాద్ :** లక్నోలోని ఓ హెూటల్ లో ఒకే కుటుంబానికి చెందిన ఐదురు గు హత్యకు గురయ్యారు. మృతులంతా మహిళ లే కావడం సంచలనంగా మారింది. ఈ కేసులో నిందితులను అసద్ (కొడుకు), బాదర్ (తండ్రి) గా గుర్తించారు. అయితే వాళ్లను ఎందుకు చంపారన్న ప్రశ్న ఇప్పుడు అందరిలోనూ తలెత్తుతోంది. దీనిపై సమాధానమిచ్చిన నిందితుడు అ సద్ ఈ పనిని తాను బలవంతంగా చేశానని చె ప్పాడు. తన అక్కాచెల్లెళ్లను అమ్ముకోవడం ఇష్టం లేదని, అందుకే వారిని చంపేశానని నేరం ఒప్పుకున్నాడు. వారికి మద్యం తాగించి, భోజనంలో మత్తు పదార్థాలు కలిపి మత్తులో ఉన్న సమయం లో వారిని హత్య చేశాడు. అంతకంటే ముందు వారి మణికట్టు కోసినట్టు తెలుస్తోంది. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే ఈ హత్యలకు తండ్రి సైతం సహకరించడం. అయితే హత్య అనంతరం అతను తప్పించుకోగా యువకుడు మాత్రం వారి డెడ్ బాడీస్‌ను చూపిస్తూ వీడియో చేసి దాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. తన ఇంటి ఆడవాళ్ల గౌరవం కాపాడేందుకే ఈ హత్యలు చేసినట్టు వెల్లడించాడు. తన తల్లిని, అక్కా చెల్లెళ్లను తానే చంపినట్టు ఒప్పుకున్న అసద్.. అందుకు గల కారణాలనూ తెలియజేశాడు. తాము బంగ్లాదేశ్ నుంచి వలస వచ్చినట్టు కొందరు ప్రచారం చేసి తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పాడు. తప్పుడు కేసులతో ఇరికించాలని చూస్తున్నారని ఆరోపించాడు. తాము 10 నుంచి 15 రోజుల పాటు ఫుట్ పాత్ ల మీద గడిపామని, తమ కమ్యూనిటీ నుంచే తమకు ఇబ్బంది ఉందని తెలిపాడు. ఈ విషయాన్ని పోలీసులు గానీ, నాయకులు గానీ ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. తమ ఇంటిని లాక్కోవాలని కొందరు ప్రయత్నిస్తున్నారని, ఈ విషయంలో తాము ఎదురించేసరికి తమను ఇబ్బందులు పెట్టడం మొదలు పెట్టారన్నాడు. తమ కుటుంబంలోని మహిళల మరణాలకు మొత్త కాలనీ బాధ్యత వహించాలని అసద్ చెప్పాడు. అందులో ప్రధానంగా రాను, అఫ్తాబ్, అహ్మద్ అలీఖాన్, సలీం డ్రైవర్ అహ్మద్ రాను, ఆరిఫ్ అజార్, అతని బంధువులు ఉన్నారన్నాడు. వాళ్లు ఆడపిల్లల్ని అమ్మేస్తూ ఉంటారని, అలాగే తన ఇద్దరి అక్కాచెల్లెళ్లను హైదరాబాద్‌లోని ఓ గర్ల్ సప్లయర్‌కు అమ్మేద్దామన్నది వీరి ప్లాన్ అని చెప్పాడు. తన అక్కాచెల్లెళ్లను అమ్మడం ఇష్టంలేక బలవంతంగా చంపేశామన్నాడు. తన నిస్సహాయతే తన సోదరీమణులను చంపేలా చేసిందని ఆవేదన వ్యక్తం చేశాడు.

## నగరవాసులకు సీఎం న్యూ ఇయర్ గిఫ్ట్

(మొదటి పేజీ తరువాయి)..

ఎంపీగా ఆ ప్రాంత ట్రాఫిక్ సమస్యలపై, ఈ కారిడార్‌ల రూట్ మ్యాప్‌లపై తనకు మంచి అవగాహన ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. అయినా, రూట్ మ్యాప్ విషయంలో ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు వివరించి ఆయన సూచనలు, సలహాలూ తీసుకోవాల్సిందిగా మెట్రో ఎండీకి చెప్పారు. డీపీఆర్ తయారీని 3 నెలల్లో పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని సీఎం సూచించినట్టు ఎండీ చెప్పారు. ఆ తర్వాత మెట్రో ఫేజ్-2 'ఏ' భాగం లాగే 'బి' భాగాన్ని కూడా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ ప్రాజెక్టుగా రూపొందించాలని ఆదేశించినట్టు తెలిపారు. ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఈ మేరకు వెంటనే డీపీఆర్, ఇతర అనుబంధ డాక్యుమెంట్‌ల రూపకల్పన చేపట్టనున్నట్టు మెట్రో ఎండీ వివరించారు.

### ముఖ్యమంత్రికి మంత్రి పొన్నం ధన్యవాదాలు

నూతన సంవత్సర కానుకగా శామీర్‌పేట్, మేడ్చల్ వరకు మెట్రో మార్గాలను పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. గతంలో శామీర్‌పేట వరకు మెట్రోను పొడిగించాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి మంత్రి పొన్నం తీసుకుపోయారు. సుదీర్ఘ కాలంగా ఉత్తర తెలంగాణ జిల్లాలు కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ వైపు వెళ్లే వాహనాలు నగర శివారు వరకు నిత్యం ట్రాఫిక్‌తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ఈ రూట్లలో ఇప్పటికే డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ మంజూరుతోపాటు తాజాగా జేబీఎస్ నుంచి శామీర్‌పేట్(22 కిలోమీటర్లు), ప్యారడైజ్ నుంచి మేడ్చల్(23 కిలోమీటర్లు) వరకు మెట్రో మార్గానికి డీపీఆర్‌లు సిద్ధం చేయాలన్న సీఎం నిర్ణయానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ మెట్రో పూర్తయితే రాజధాని హైదరాబాద్ నగరం నుంచి ఉత్తర తెలంగాణ జిల్లాలకు చాలా సమయం ఆదా అవుతుందన్నారు.

## అన్నదాతకు గుడ్‌న్యూస్

(మొదటి పేజీ తరువాయి)..



అదే విధంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని పొడిగించేందుకు కేంద్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రూ.69,515 కోట్లకు పెంచినట్టు వివరించారు. అలాగే ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ (ఎఫ్ఐఎటీ)కి రూ.824.77 కోట్లు కేటాయించినట్టు పేర్కొన్నారు. సాంకేతికతను ఉపయోగించి త్వరితగతిన రైతుల పంటలకు పంట బీమా చెల్లింపు విధానానికి ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ తోడ్పడనుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

## ప్రజలతో ఉండండి

(మొదటి పేజీ తరువాయి)..



ఉన్నతాధికారులు మూడు రోజులు ఈ సదస్సులో పాల్గొననున్నారు. 2024లో దావోస్ పర్యటన సందర్భంగా సుమారు రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం వేర్వేరు కంపెనీలతో ఒప్పందం చేసుకుంది. ప్రస్తుత పర్యటనలోనూ మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసింది. ఈ సదస్సులో 50కి పైగా దేశాల నుంచి ప్రభుత్వ, పారిశ్రామిక ప్రతినిధులు పాల్గొంటారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలున్న రంగాలను చాటిచెప్పడం ద్వారా విదేశీ పెట్టుబడులు ఆకర్షించేందుకు దావోస్ సమావేశాల్లో 'తెలంగాణ పెవిలియన్' పేరుతో ప్రత్యేక పెట్టుబడుల సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.

TIMES OF VARTHA (02-01-2025)MAAD_times of varha main (13-2).qxd 1/2/2025 5:36 AM Page 6





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

గురువారం,
02-01-2025



# రైతుల్లో చిగురించిన ఆశలు


(మొదటి పేజీ తరువాయి)..

చేపట్టలేకపోయింది. అప్పట్లోనే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మొదటి అలైన్మెట్ మార్చడం, అదేవిధంగా రెండో అలైన్మెంట్ మార్చి మూడవ అలైన్మెంట్ 3డి ప్రకటించడంతో రైతులనుండి తీవ్ర ప్రతిఘటన ఎదురు కాల్స్ వచ్చింది. అంతేగాక ఉత్త భాగంలో కలిగి ఉన్న ప్రభుత్వ కార్యాలయం ముందు తీవ్ర స్థాయిలో ధర్నా కార్యక్రమాలను చేపట్టడం జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నాడు భువనగిరి ఆర్డిఓ కార్యాలయంలో నేషనల్ హైవే అథారిటీస్ అధికారులతో పబ్లిక్ హేరీ సమావేశాన్ని అప్పటి ఆర్డిఓ భూపాల్ రెడ్డి ముందు నేషనల్ హైవే అథారిటీ అధికారులను రైతులు నిలదీశారు. ఏ కారణాల చేత మొదటి అలైన్మెంట్, రెండవ అలైన్మెంట్ మార్చినారని? వాటన్నిటిని డాక్యుమెంట్లను అప్పటి ఆర్డీఓ భూపాల్ రెడ్డి ముందు ఉంచాలని నిలదీశారు. మరోసారి నిర్వహించు సమావేశానికి మొదటి అలైన్మెంట్, రెండవ అలైన్మెంట్ మార్పుల దస్త్రాలను తెచ్చి చూపిస్తామని నచ్చజెప్పి రైతుల నిర్బంధం నుండి కార్యాలయం దొడ్డిదారినుండి తప్పించుకొని పోయి మళ్లీ అధికారులు రాలేదని రైతు ఉద్యమ నేతలు టైమ్స్ ఆఫ్ వార్తతో తెలిపారు. ట్రిబుల్ ఆర్ నిర్మాణం కోసం సేకరించిన భూముల డిపిఆర్ ను తయారు చేసిన అనంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భూసేకరణ కోసం కంపిటేంట్ అథారిటీ రైతుల సర్వే నెంబర్ల వారీగా టెన్ ట్టేటివ్ 3ఎ, 3ఏ, ప్లాను ప్రకటించి 60 రోజుల అనంతరం త్రీడి నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంటుంది. తదనంతరం రైతుల వారిగా సేకరిస్తున్న భూముల విస్తీర్ణాన్ని సూచిస్తూ 3జీ పబ్లికేషను ప్రచురించాల్సి తదనంతరం ప్రతి రైతు యొక్క కమతం ప్రకారం అవార్డును ప్రకటించాల్సి ఉంటుంది. అర్బన్ ఏరియా రైతులకు టూ టైమ్స్, రూరల్ ఏరియా రైతులకు త్రీ టైమ్స్ భూమికి ప్రభుత్వ విలువల ప్రకారము పరిహారాన్ని అందజేస్తుంది. ఈ క్రమంలో గ్రామ గ్రామాన రైతు ఉద్యమాలు చోటు చేసుకున్న తరుణాన రాష్ట్రానికి అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. త్రిపల్ ఆర్ రోడ్డు నిర్మాణం కోసం చేపట్టిన భూసేకరణ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నిర్వహించిన బహిరంగ సభలలో తమ అభ్యర్థులను గెలిపిస్తే త్రిపుల్ ఆర్ అలైన్మెంట్ ను మార్చడమే గాక విలువైన రైతులు తమ భూములను కోల్పోకుండా ప్రభుత్వ భూముల గుండా రీజినల్ రోడ్డు పోయే విధంగా అలైన్మెంట్ మారుస్తామని ఊక దంపుడు ఉపన్యాలను సభల్లో, కార్నర్ మీటింగ్లలో పాల్గొన్న జాతీయ నాయకులు ప్రియాంక గాంధీ తో సహా రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాజగోపాల్ రెడ్డి, వి.హనుమంతరావు, ఈటెల రాజేందర్, తెలంగాణ ఉద్యమకారుడు కోదండ రెడ్డి, కోదండరామిరెడ్డి, భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి హామీల వర్షం కురిపించారు. వారి హామీలను నమ్మిన అన్నదాతల ఏకపక్షంగా కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం 2017 నుండి మూలనఉన్న రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణం పనులపై ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను మరచి ఉన్నఫలంగా డిపిఆర్లు లేని, జాతీయ రహదారి నెంబర్ లేని, పర్యావరణ అనుమతులు లేని ట్రిబుల్ ఆర్ రోడ్ నిర్మాణ కోసం పలుమార్లు కేంద్రమంత్రితో కలిసి ఒప్పించుకొని రావడం జరిగిందని రైతు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు, గతంలో వారిచ్చిన హామీల పూసేత్తకకపోవడమే గాక జీవనోపాధి కోసం ఉంచుకున్న భూములను కోల్పోతున్నా అన్నదాతల కన్నీళ్లు తూర్చే కాంగ్రెస్ నాయకులు లేరని రైతులు విలపిస్తున్నారు. ఈనేపద్యం లో ఉత్తరభాగాన నిర్మించి తలపెట్టిన త్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణంతో భూములను కోల్పోతున్న అన్నదాతల ఆదుకునేందుకు, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లతో పాటు,తెలంగాణ రాష్ట్ర, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు ధర్మపురి అరవింద్, కొండ విశ్వేశ్వర్ రెడ్డి, డీకే అరుణ, ఆలేటి మహేశ్వర్ రెడ్డి, గడ్డం నగేష్, ఈటల రాజేందర్,ఎం రఘునందన్ రావు, కెవి రమణారెడ్డిల బృందం ఇటీవల నేషనల్ హైవే అథారిటీ కేంద్ర మంత్రి నితిన్ జయరాం గడ్కారీ










తో న్యూఢిల్లీలో సమావేశమైయ్యారు. ఉత్తరభాగాన నిర్మించతాల పట్టిన ట్రిబుల్ ఆర్ రోడ్ నిర్మాణం 28 కిలోమీటర్ల నుండి 40 కిలోమీటర్ల వ్యవధిని మార్చాలని వినతి పత్రాన్ని అందించారు. రైతులు భవిష్యత్తులో ఎదుర్కోబోయే పరిస్థితుల ను వివరిస్తూ వినతి పత్రంలో ప్రతి అంశాన్ని ప్రస్తావిస్తూ సమర్పించారు. అంతేగాక తమ విన్నపాన్ని కేంద్ర మంత్రి అనుకూలంగా స్పందించారని, త్వరలో సంబంధిత అధికారులతో మాట్లాడే సాధ్యమైనంత మేర అలైన్మెంట్ను మార్చేందుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని నేతలు ప్రకటించడంతో ఉత్తరభాగం త్రిపుల్ ఆర్ రైతులలో ఆశలు మరోమారు చిగురించాయి. అంతేగాక ఈ ప్రాంతాలలో మూడు పంటలు సాగు అయ్యే భూములు అధికంగా ఉన్నాయని, హెచ్ఎండిఏ పరిధిలో ఉన్న విలువైన గ్రామాలలో కలిగిన ఉన్న విలువైన భూములు ప్లాట్లు కోల్పోయే ఆస్కారం ఉన్న భూములను భూసేకరణ చేయకూడదని 2023 చట్టంలో పేర్కొని ఉన్నట్టు, ఒకవేళ భూసేకరణ జరిగితే మునిసిపాటీలు, గ్రామాలు అభివృద్ధి చెందవని తెలంగాణ భారతీయత పార్టీ కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు కేంద్రమంత్రికి సమర్పించిన వినతిపత్రంలో పొందుపరుస్తూ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న ట్రిబుల్ ఆర్ రోడ్డు ను 40 కిలోమీటర్ల పెంపు చేస్తూ చర్యలు చేపడితే ఉత్తర భాగం రైతులు ప్రజలు హర్షిస్తారని కేంద్ర మంత్రితో విన్నవించినట్లు రైతు ఉద్యమ నేతలు వివరించారు.తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అగ్ర నేతలందరు ఉత్తర భాగం అలైన్మెంట్ మార్పు కోసం కృషి చేస్తున్న తరుణాన, కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం 5 ప్యాకేజీలలో ఉత్తరభాగం పొడవు 161.518 కిలోమీటర్ల త్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణం కోసం టెండర్లను పిలువడంతో, రైతు పోరాట సంఘాల నాయకులు, అన్నదాతలు విస్మయం చెదడమే గాక మరో మారు ఉద్యమాలకు సామాయత్తం అవుతున్నారు. అంతేగాక దక్షిణ భాగం త్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణం పై కిమ్మనకుండా ప్రభుత్వం కేవలం ఉత్తర భాగం త్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో తొందరే%శీ%దుకని రైతు సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. దక్షిణభాగం త్రిపుల్ ఆర్ అలైన్మెంట్ ను గతంలో పలుమార్లు మార్చిన విషయాన్ని గుర్తుచేసారు. అంతేకాక నేషనల్ హైవే అథారిటీ అధికారులు వారి ఇష్టానుసారం అలైన్మెంట్లను మార్చినప్పటికీ ప్రశ్నించే నాథులు లేకపోవడంతో, కేవలం ఉత్తర భాగం అలైన్మెంట్ ను ప్రభుత్వ భూములు ఉన్న ప్రాంతాలలో 40 కిలోమీటర్లమేరా కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశమన్న ఎందుకు ఆలోచించడం లేదని రైతు సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. అన్నదాతలకు అండగా నిలిచే అవకాశంఉన్న. ఎందుకు మొండిగా వ్యవహరిస్తుందో అర్థం కావడం లేదని రైతు సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

### మొదటి ప్యాకేజీ:-

గిర్మాపూర్ నుండి రెడ్డిపల్లి గ్రామం వరకు తిరుపతి 1529.16 కోట్ల ప్యాకేజీ తో 34.5180 కిలోమీటర్లు.

### రెండవ ప్యాకేజీ:-

రెడ్డిపల్లి గ్రామం నుంచి ఇస్లాంపూర్ గ్రామం వరకు 1114.80 కోట్ల రూపాయలతో 26 కిలోమీటర్ల రహదారి.

### మూడవ ప్యాకేజీ:-

ఇస్లాంపూర్ నుండి ప్రజ్ఞాపూర్ వరకు 1184.81 కోట్ల రూపాయలతో 23 కిలోమీటర్ల మేర గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణం.

### నాల్గువ ప్యాకేజీ:-

ప్రజ్ఞాపూర్ నుండి రాయగిరి గ్రామం కోట్లతో 43 కిలోమీటర్ల మేర గ్రీన్ఫీల్డ్ రహదారుల నిర్మాణం చేపట్టనున్నట్టు ప్రకటించింది.


### ఐదవ ప్యాకేజీ:-

రాయగిరి గ్రామం నుండి తంగళ్ళపల్లి గ్రామ వరకు 1547.4 కోట్ల రూపాయలతో 35 కిలోమీటర్ల మేర గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణం జరుగుతుందని ఈ మేరకు పిలిచిన టెండర్లు ఫిబ్రవరి నెలలో పెట్టడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఐదు ప్యాకేజీలలో నిర్మించనున్న ఉత్తర భాగం పొడవు 161.518 కిలోమీటర్ల గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం 7104.06 కోట్లు ఖర్చు పెట్టడానికి టెండర్లను పిలిచింది. 2025 ఫిబ్రవరి 14న ప్రభుత్వం పిలిచిన టెండర్లను ప్రభుత్వ ప్రాధికార సంస్థ ఉన్నది. కానీ దక్షిణ భాగం త్రిపుల్ ఆర్ రోడ్ నిర్మాణానికి డి పి ఆర్ ను ఎందుకు ప్రకటించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాయగిరి ఇంటర్ చేంజ్ రోడ్డుగా జంక్షన్ గా మారన్నది.ఈ నేపథ్యంలో తెలంగాణ భారతీయ జనతా పార్టీ ప్రజల అభిమతం మేరకు ఉత్తర భాగం అలాట్మెంట్ను 28 కిలోమీటర్ల నుండి 40 కిలోమీటర్లుకు మారిస్తే వారు చరిత్రలో, లక్షలాది మంది రైతుల గుండెల్లో చోటు చేసుకుంటారని అభిప్రాయ పడుతున్నారు. కాంగ్రెస్ 2023 ఎన్నికల సమయంలో ప్రజల కు ఇచ్చిన హామీని మరిచి ఏకపక్షంగా ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మల కోసం దక్షిణభాగం వదిలేసి ఉత్తరభాగాన్ని టెండర్లు పిలవడంతో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయే ఆస్కారం ఉందని రాజకీయ రైతు సంఘాల విశేషములు అభిప్రాయపడుత న్నారు. ఇప్పటికే ప్రజల నుండి వ్యతిరేకతను మూటగట్టుకుంటున్న ప్రభుత్వ నేతలు త్రిపుల్ ఆర్‌తో రైతులు ప్రజల నుండి దూరమయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ చొరతో ఉత్తరభాగం త్రిపుల్ ఆర్ రోడ్డు 28 కిలోమీటర్ల నుండి 40 కిలోమీటర్ల మేర మార్చితే తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి తిరుగులేకుండా ఎదిగే ఆస్కారం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## న్యూ ఇయర్ వేడుకల్లో ఉగ్రదాడి

**అమెరికాలోని న్యూ ఓలియన్స్‌లో జనంపైకి దూసుకెళ్లిన ట్రక్కు వాహనం నుంచి దిగి**

**కాల్పులు జరిపిన దుండగుడు 10మంది మృతి, 30మందికిపైగా గాయాలు**



**న్యూయార్క్ :** నూతన సంవత్సరాది వేళ అమెరికాలో వి షాద ఘటన చోటు చేసుకున్నది. ఒక వాహనం జనంపైకి దూసుకుపోయిన ఘటనలో పది మంది దుర్మరణం చెందారు. మరి 30 మంది గాయపడ్డారు. బుధవారం తె ల్లవారు జామున సుమారు 3.15 గంటలకు న్యూ ఓలియన్స్‌లో బౌర్బన్ స్ట్రీట్, ఇబెర్‌వెల్లి కూడలిలో ఈ ఘ టన జరిగింది. రాయిటర్స్ వార్తా సంస్థ కథనం ప్రకారం, వాహనం అమిత వేగంతో జనంపైకి దూసుకుపోయింది, డ్రైవర్ వాహనంలో నుంచి దిగి కాల్పులు ప్రారంభించా డు. అనుమానితునితో పోలీసులు కాల్పుల పోరు సాగించారని సాక్షులు చెప్పినట్లు 'సిబిఎస్ న్యూస్' తెలియజేసిం ది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ద ర్యాప్తు ప్రారంభించారు. ప్రత్యక్ష సాక్షుల కథనాలు, సోష ల్ మీడియా పోస్టులు ఆ ప్రదేశంలో భారీ ఎత్తున రక్షణ, సహాయక చర్యల హడావిడిని వెల్లడించాయి. పోలీస్ కా ర్లు, అంబులెన్స్‌లు, కరోనర్ కార్యాలయం నుంచి వాహనాలు ఆ కూడలి చుట్టూ చేరినట్లు వీడియో ఫుటేజ్, ఫో టోలు సూచిస్తున్నాయి. కాగా, నష్టం తీవ్రత మదింపున కు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

## మలక్ పేటలో కానిస్టేబుల్ బలవన్మరణం

రాష్ట్రంలో మరో కానిస్టేబుల్ బలవన్మరణం చెందాడు. హైదరాబాద్ ఫిల్మ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహి స్తున్న జటావత్ కిరణ్(36) అనే కానిస్టేబుల్ మలక్ పేటలో నివాసం ఉంటున్నాడు. బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయం చూసి ఉరి వేసుకొని చనిపోయాడు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడు కిరణ్ 2014 బ్యాచ్ కు చెందిన కానిస్టేబు ల్ గా గుర్తించారు.ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, పోలీస్ ఉద్యోగుల వరుస ఆత్మహత్యలు కలకలం రేపుతున్నాయి. ఇటీవలే ఇద్దరు ఎస్ఐలు సహా ఓ హెడ్ కానిస్టేబుల్, మరో ఇద్దరు కానిస్టేబుల్ ఆత్మహత్యకు పాల్పడి ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘట నలు మరవక ముందే బుధవారం మరో కానిస్టేబుల్ బలవన్మరణానికి పాల్పడటం సంచలనంగా మారింది.

## కారు ఢీకొని దంపతుల దుర్మరణం

జగిత్యాల జిల్లా, ధర్మపురి పట్టణ శివారులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండలంలోని రామయ్యపల్లె గ్రామానికి చెందిన కూస చంద్రయ్య (60), అతని భార్య భాగ్యమ్మ (55) నూతన సంవత్సర సందర్భంగా ధర్మపురి చర్చిలో మంగళవారం రాత్రి జరిగిన ప్రార్థనలో పాల్గొని బుధవారం తెల్లవారుజామున 2:30 నిమిషాలకు ఇంటికి తిరిగి వస్తున్నారు. ఆ సమయంలో ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో ఎదురుగా వస్తున్న కారు వారిని ఢీకొంది. ఈ ప్రమాదంలో చంద్రయ్య అక్కడికక్కడే మృతి చెందగా భాగ్యమ్మను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతుల కోడలు కూస సునీత ఫిర్యాదు మేరకు కారు అజాగ్రత్తగా నడిపి రోడ్డు ప్రమాదానికి కారుకుడైన మంచిర్యాలకు చెందిన నూలుకొండ అన్నుమాన్‌పై కేసు నమోదు చేసి చేస్తున్నట్లు ఎస్ఐ ఉదయ్ కుమార్ తెలిపారు.



## తారక్క లొంగుబాటు

హైదరాబాద్ : మావోయిస్టు అగ్రనే త మల్లోజుల వేణుగోపాల్ సతీమణి తారక్క మహారా ష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయారు. తారక్క అలియాస్ విమల సీదం ప్రస్తుతం మావోయి స్టు జోనల్ కమిటీ సభ్యురాలిగా ఉన్నారు. తారక్క భర్త మల్లోజుల వేణుగోపాల్ మావోయిస్టు కేంద్ర కమిటీ స భ్యుడిగా ఉన్నారు. మావోయిస్టు అగ్ర నేత కిషన్‌జీకి ఆ మె సమీప బంధువు. 1983లో మావోయిస్టు దళంలో చేరిన తారక్కపై నాలుగు రాష్ట్రాల్లో 170కి పైగా కేసులున్నాయి. ఆమెపై కోటికి పైగా రివార్డు ఉంది. బుధవారం గడ్చిరోలి జిల్లాలో సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ సమీక్షంలో తారక్క సహా మొత్తం 11 మంది మావోయిస్టులు లొంగిపోయారు. గడ్చిరోలిలో గతంలో మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉండేదని, అలాంటి ప్రాంతంలో పోలీసులు అవుట్ పోస్ట్ ఏర్పాటు చేశారని ఫడ్నవీస్ అన్నారు. గడ్చిరోలి ప్రాంతాన్ని చత్తీస్‌గడ్‌కు అనుసంధానం చేస్తూ రహదారిని అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. అలాగే మొబైల్ టవర్లు సైతం నిర్మిస్తున్నారని గుర్తు చేశారు. ఇక మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ఇటీవల నాగపూర్‌లో ముగిశాయి. ఈ సమావేశాల్లో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ గత ఏడాది 33 మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మరణించారని చెప్పారు. ఇక గడ్చిరోలి జిల్లా ఉత్తర భాగం పూర్తిగా మావోయిస్టు రహిత ప్రాంతంగా మారిందని వివరించారు. అలాగే 55 మంది మావోయిస్టులను అరెస్ట్ చేయగా 33 మంది లొంగిపోయారని తెలిపారు. మావోయిస్టులపై తమ ప్రభుత్వం పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఇక వామపక్ష తీవ్రవాదాన్ని అణిచివేసేందుకు మూడేళ్ల కాలపరిమి విధించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మరోవైపు గడ్చిరోలి ప్రాంతానికి చెందిన వందలాది యువత పోలీస్ శాఖలో చేరారన్నారు. వారిలో 33 మంది యువకులు మావోయిస్టులు బాధితులు ఉన్నారని వివరించారు. ఇక మావోయిస్టుల అగ్రనేతలు సైతం లొంగి పోయి జనజీవన స్రవంతిలో కలిశారన్నారు.

# చట్టప్రకారమే కూల్చివేతలు

**భగీరథమ్మ, తౌతానికుంటలో అధికారులతో విచారించాం**

**సమావేశం నిర్వహించి, నోటీసులిచ్చాం**

**ముందస్తు సమయమిచ్చినా స్పందించలేదు**

**హైడ్రా కమిషనర్ రంగనాథ్**




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : నీటి వనరులు, ప్రభుత్వ భూములను రక్షించడాని కి హైడ్రా కట్టుబడి ఉంది, దాని ప్రయత్నాలలో చట్టాన్ని అనుసరిస్తూనే భగీరథమ్మ, తౌతానికుంట చెరువులోని ఆక్రమణలపై చర్యలు తీసుకొన్నదంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. ఈ మేరకు కమిషనర్ రంగనాథ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రకటనలోని వివరాలు ఈ విధం గా ఉన్నాయి.. కొందరు అక్రమార్కులు సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం తో ప్రచారం చేస్తున్నారని హైడ్రా ఆరోపించింది. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని భగీరథమ్మ, తౌటాని కుంట చెరువుల్లో ఏళ్ల తరబడిగా సాగుతున్న ఆక్రమణలను తొలగించడంలో అధికారులు విఫలమయ్యారని, ఆ ఆక్రమణలకు అడ్డుకట్ట వేయకపోతో ఆ ప్రాంతం పదేపదే ముంపునకు గురవుతూనే ఉంటుందని కమిషనర్ పేర్కొన్నారు.స్థానిక వాణిజ్య దుకాణాల యజమానులు, రియల్ ఎస్టేట్ డెవలపర్లు, శిఖం పట్టేదార్లతో ఇటీవల జరిగిన సమావేశంతో పాటు అనేకసార్లు హెచ్చరికలు, నోటీసులు ఇచ్చినప్పటికీ, ఆక్రమణదారులు చెరువు భూమిని ఖాళీ చేయలేదనీ, అధికారులు కూడా ఖాళీ చేయించడంలో విఫలమయ్యారని హైడ్రా గుర్తించి చర్యలకు శ్రీకారం చుట్టినట్టు వెల్లడించారు. భగీరథమ్మ చెరువు, తౌతానికుంటలో కూల్చివేతలు జీహెచ్ఎంసి చట్టంలోని సెక్షన్ 405ప్రకారమే చేశామని తెలిపారు.బుల్డోజర్ న్యాయం'పై ఇటీవల 'సుప్రీం కోర్టు' తీర్పుతో సహా చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించే హైడ్రా కూల్చివేతలు చేపట్టినట్టు వెల్లడించింది. అధికారిక నోటీసులు అవసరం లేనప్పటికీ, హైడ్రా నోటీసును జారీ చేసిందని రంగనాథ్ వివరించారు.

### అధికారులు విచారించాకే..

శేరిలింగంపల్లి జోన్ పరిధి, మండలంలోని ఖాజాగూడ - నానక్ రామ్ గూడ ప్రధాన రోడ్డుకు ఇరువైపుల ఉన్న తౌతాని కుంట,, భగీరథమ్మ చెరువుల ఆక్రమణలతో పరిసర ప్రాంతాలను వర్షపు నీరు ముంచెత్తుతోందని స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చాయని హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్ తెలిపారు. తౌతాని కుంట, భగీరథమ్మ చెరువుల ఆక్రమణల తొలగింపు విషయంలో వస్తున్న విమర్శలకు రంగనాథ్ బుధవారం వాస్తవాలను వివరించారు. ఫిర్యాదుల పరిశీలనకు జిహెచ్ఎంసి, హెచ్ఎండిఎ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలకు చెందిన అధికారులు వారిని విచారించినట్టు కమిషనర్ తెలిపారు. తౌటానికుంట, భగీరతమ్మ చెరువులకు ఎనిమిదేండ్ల క్రితమే ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లను గుర్తించడానికి ప్రిలిమినరీ, ఫైనల్ నోటిఫికేషన్స్ ఇచ్చినట్టు హైడ్రా కమిషనర్ ఏవీ. రంగనాథ్ తెలిపారు. గత 28డిసెంబర్ 2024న బుద్ధభవన్ లోని హైడ్రా ప్రధాన కార్యాలయంలో వాణిజ్యదుకాణాల ఓనర్లు, రియల్ ఎస్టేట్ డవలపర్స్, శిఖం పట్టదార్లతో సమావేశం ఏర్పాటు చేసిన హైడ్రా ఈ సమావేశంలో ఎఫ్‌టిఎల్/బఫర్ జోన్ సరిహద్దులను స్పష్టంగా పేర్కొంటూ తౌతాని కుంట, భగీరథమ్మ చెరువులో జరిగిన ఆక్రమణలపై స్క్రీన్ మీద గూగుల్ ఎర్త్‌లో స్పష్టంగా హైడ్రా అధికారులు వివరించారనీ రంగనాథ్ స్పష్టంచేశారు.

### రాయదుర్గం పిఎస్‌లో కేసు నమోదు..

ఏస్ కార్పొ గ్రూపు ఈ మధ్యకాలంలో శిఖం పట్టాదారుడు మేకల అంజయ్య, ఇతరుల నుంచి 7ఎకరాల భూమిని తీసుకుని నిర్మాణాలు చేపట్టడంతోనే హైడ్రా కూల్చివేతలు చేపట్టిందని కమిషనర్ పేర్కొన్నారు. సదరు రియల్ ఎస్టేట్ కంపెనీ ఓనర్ సైతం హైడ్రా కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి హజరయ్యారని రంగనాథ్ గుర్తుచేశారు. అయినా కూల్చివేతలపై హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారని ఆయన తెలిపారు. భగీరథమ్మ చెరువులో మట్టిపోసిన సంధ్య కన్ స్ట్రక్షన్ ఓనర్ శ్రీధర్ రావుపై రాయదుర్గం పోలీసు స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదుచేసినట్టు రంగనాథ్ తెలిపారు. వైన్ షాపు తొలగించకుండా ఇతర షాపులను తొలగించారని వస్తున్న ఆరోపణల్లో ఏలాంటి వాస్తవంలేదని ఆయన స్పష్టంచేశారు.